

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 12 జూన్ 2024 11పేజీలు


# బడి పిలుస్తుంది కదలిరా...

- నేటి నుండి పాఠశాలలు పునః ప్రారంభం.
- పాఠశాలకు చేరిన పుస్తకాలు,దుస్తులు
- అరకొరగానే వసతులు..
- ఈ ప్రభుత్వంలో నైన సమస్యలు తీరేనా.?



2 లో...



**సూర్య, రాయికల్**

వేసవి సెలవుల అనంతరం ప్రస్తుత విద్యా సంవత్సరంలో పాఠశాలలు బుధ వారం నాటి నుండి పునః ప్రారంభం అవుతున్నాయి. నిజానికి సెలవులకు ముందే కొత్త విద్యా సంవత్సరం కొనసాగి ంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని వార్షిక పరీక్షలు ముగిసిన మీదట కూడా బడులలో కొన్నాళ్ల పాటు తరగతులను నిర్వహించారు. అయితే వేసవి ఎండలు తీవ్రరూపం దాల్చడంతో ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకుని ఏప్రిల్ మూడవ వారం నుండి బడులకు వేసవి సెలవులు ప్రకటించి ంది. దీంతో బడి పిల్లలంతా మండుటెం డలను సైతం లెక్కచేయకుండా ఆటపాటలతో వేసవి సెల వులను ఆహ్లాదంగా గడిపారు. ప్రస్తుతం వారంతా సోమవారం నుండి బడిబాట పట్టేందుకు సమా యత్త మయ్యారు. ఇప్పటికే బ్యాగులు, నోట్‌బుక్కులు, పెన్నులు, స్కూల్ యూనిఫాంలు, పాదరక్షలు (షూస్) తదితర సరంజామాను సిద్ధం చేసుకున్నారు.



## మిషన్ భగీరథ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ద్వారా సేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ (మిగతా 2లో)

ప్రతి విద్యార్థి సమగ్ర

## అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

- సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ముజామిల్ ఖాన్... 2 లో...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



అంగరంగ వైభవంగా శ్రీ మహాశక్తి దేవాలయ

## చతుర్దశ వార్షికోత్సవ మహోత్సవం..

- సమాజంలో అనేక సమస్యలున్నాయి.. మంచి చేయడమే పుణ్యం..
- శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



2 లో...



## పరమేశ్వరుని చెంతకు వచ్చి ప్రాణాలు కోల్పోయిన యువకుడు

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన జనగామ జిల్లాకు చెందిన బొట్ల వినయ్ కుమార్(24) అనే యువకుడు అకస్మాత్తుగా గుండె పోటుతో మృతి చెందాడు. సోమవారం రాజన్నను దర్శించుకున్న వినయ్ (మిగతా 2లో)



# బడి పిలుస్తుంది కదలిరా...

**సూర్య, రాయికల్**



కార్పొరేట్ విద్యా సంస్థలను సైతం తలదన్నే రీతిలో హంగామా చేసే స్థానిక ప్రైవేట్ స్కూళ్లకు చెందిన విద్యార్థుల హడావుడి మరింత ఎక్కువగానే కనిపిస్తోంది. ఆర్థిక స్థోమత కలిగిఉన్న వారు వేలాది రూపాయల ఫీజులు చెల్లిస్తూ తమ పిల్లలను ఈ పాఠశాలల్లో చదివిస్తుండగా, మధ్య తరగతి, నిరుపేద వర్గాలకు చెందిన పిల్లలకు సర్కారీ పాఠశాలలే విద్యార్జనకు దోహదపడుతున్నాయి.

తెలంగాణలో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను 1 నుంచి 12వ తరగతి వరకు పాఠశాలలు జూన్ 12న పునఃప్రారంభమవుతాయని విద్యాశాఖ ప్రకటించింది.విద్యాసంవత్సరం 229 పనిదినాలను కలిగి ఉంటుందని, ఆఖరి రోజు వచ్చే ఏడాది ఏప్రిల్ 23వ తేదీన ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది.ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు, ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు నడుస్తాయి. %బూజ% పరీక్షలు మార్చి 2025న నిర్వహించబడతాయి.వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ పాఠశాలల ప్రారంభం సోమవారం నుంచి జరగనుంది.

**అన్ని ఉచితాలే కానీ విద్యార్థులే కరువు..**

ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్య,మధ్యాహ్న భోజనం,దుస్తులు,పాఠ్య పుస్తకాలు అందజేయబడతాయని విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చజెప్పి బడులలో చేర్పించాలని అధికారులు కోరుతున్నారు.ఇప్పటికే పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు,మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు ఉండగా,విద్యా భోదన పాఠ్య పుస్తకాలు,కంప్యూటర్లు ల్యాబ్ తదితర విద్యా పరికరాలు అమర్చారు.అయిన గాని క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ బడుల పట్ల అవగాహన కల్పించ డం లో ఉపాధ్యాయులు,అధికారులు విఫల మయ్యారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతుంది. సమస్యల కు నెలవు ప్రభుత్వ పాఠశాలలు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు సవాలక్ష సమస్యలతో విద్యార్థులకు స్వాగతం పలుకుతున్నాయి.తాజాగా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టిన,ఇంకా అనేక పాఠశాలల్లో టీచర్ల కొరత సర్కారీ పాఠశాలల విద్యార్థుల పాలిట శాపంలా మారుతోంది.చాలీచాలని బోధకులతో అరకొర స్థాయిలో పాఠ్యాంశాలను బోధిస్తుండడం వల్ల ప్రైవేట్ విద్యార్థులతో పోటీపడలేక వెనుకంజలోనే ఉంటున్నారు.ఈ ఏడాది పదవ తరగతిలో ఉత్తీర్ణత ఒకింత వెనుక బడిపోయింది. ప్రతీసారి ప్రైవేట్ సంస్థలకు చెందిన విద్యార్థులకే రాష్ట్రస్థాయి,జిల్లా స్థాయిలో ర్యాంకులు వస్తున్నాయి.జిల్లా విద్యాశాఖ అధికారులు మాత్రం సగటు ఉత్తీర్ణత శాతాన్ని చూసుకుంటూ అది తమ ఘనతగానే చెప్పుకుంటున్నారు.ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు విద్యావాలంటీర్లను నియమించడం లేదు.ఆశించిన ఫలితం కనిపించడం లేదు, ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న పాఠ్య పుస్తకాల సమస్యకు ఈసారి అంతగా ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉండవని తెలుస్తోంది.ఇప్పటికే మెజార్టీ పాఠశాలలకు టెక్ట్స్ బుక్‌లను సరఫరా చేయడం జరిగింది. సర్కారీ బడులలో ఇతర వౌలిక సదుపాయాలను గమనిస్తే, అనేక లొసుగులు దూరం కాలేకపోతున్నాయని తెలుస్తోంది. మారుమూల ప్రాంతాల్లోని పాఠశాలలకు గదులు లేకపోవడంతో చెట్ల కింద, పశువుల పాకల్లో పాఠ్యాంశాల బోధన సాగుతున్న దృశ్యాలు ఇప్పటికీ కనిపించనున్నాయి. విద్యార్థుల సంఖ్య తగినంతగా లేదనే సాకుతో బడులను విలీనం చేయడం, కొన్నింటిని మూసివేయడం వల్ల అనేక బడులలో తరగతి గదుల కొరత ఈసారి మరింతగా తెరపైకి రానుంది. సర్వశిక్ష అభియాన్ ద్వారా ప్రభుత్వం ప్రతి ఏటా లక్షలాది రూపాయల నిధులను వెచ్చిస్తున్నప్పటికీ, పూర్తిస్థాయిలో తరగతి గదుల నిర్మాణాలు చేపట్టిన దాఖలాలు లేవు. మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణాలు నాసిరకంగా ఉండడంతో వాటిని నిర్మించిన కొన్నాళ్లకే అవి అవసాన దశకు చేరుకుని వినియోగంలో లేకుండాపోతున్నాయి. దీంతో విద్యా సంవత్సరం ప్రారంభం నుండే విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు సమస్యలపై ఉద్యమించేందుకు సిద్ధమవుతున్నాయి.

# ప్రతి విద్యార్థి సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

## - బడిబాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి..

## - మధ్యాహ్న భోజనం నాణ్యత అంశంలో రాజీ పడవద్దు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి సమగ్ర అభివృద్ధి చెందేలా ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యతోపాటు క్రీడలలో సైతం విద్యార్థులు రాణించేలా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభ మవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం కలెక్టర్ విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయు లతో సమీక్షించారు. బడిబాట కార్యక్రమాన్ని విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాల గురించి వివరించాలని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో గతంలో కంటే కనీసం పది శాతం అదనంగా విద్యార్థుల ఎనరోల్మెంట్ పెరగాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని, ప్రతిరోజు పాఠశాలలో టీచర్స్ హాజరుపై నివేదికను సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారికి సూచించారు. విద్యార్థుల ప్రమాణాల ఆధారంగా వారిని 3 భాగాలుగా విభజించాలని, వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి పాఠ్యాంశాలు అర్థమయ్యే విధంగా ప్రత్యేక విద్యా బోధన పద్ధతులను పాటించాలని తెలిపారు. విద్యతో పాటు క్రీడలలో సైతం విద్యార్థులను ప్రోత్సహించాలని, దీనికోసం ప్రత్యేకంగా మన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజు తప్పనిసరిగా ఒక స్పోర్ట్స్ పీరియడ్ ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన సామాగ్రి, ఇతర ఏర్పాట్ల అంశంలో జిల్లా యంత్రాంగం నుంచి పూర్తిస్థాయి సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో వారానికి ఒక రోజు యోగ పీరియడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని, మధ్యాహ్న భోజన నాణ్యత అంశంలో ఎక్కడా ఎటువంటి రాజీ పడవద్దని అన్నారు. పాఠశాలల్లో న్యూట్రి గార్డెన్, కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు వ్యవసాయ శాఖ నుంచి అవసరమైన విత్తనాలు సరఫరా చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలు పున: ప్రారంభం నుండి లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా నిర్వహించడం జరుగుతుందని, మధ్యాహ్నం భోజనం నాణ్యత అంశంలో ఎక్కడైనా చిన్న పొరపాటు జరిగినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. రాబోయే విద్యా సంవత్సరంలో పేరెంట్, టీచర్స్ మీటింగ్ మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, ఈ మీటింగ్ లో ఉపాధ్యాయులు మరింత బాధ్యతా యుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకాడమిక్ అధికారి పీఎం షేక్, ప్రధాన ఉపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

(మొదటి పేజి తరువాయి)

షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం రోజున జగిత్యాల గ్రామీణ మండలం చల్ గల్ గ్రామంలో మిషన్ భగీరథ ఇంటింటి సర్వే పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా మిషన్ భగీరథ పనులను త్వరితగతిన పూర్తి చేయండి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్వే టీమ్ లు ప్రతీ ఇంటికి వెళ్లి మిషన్ భగీరథ కనెక్షన్ ఇచ్చిన ఇంటి యజమాని పేరు, కుటుంబ వివరాలు,ఆధార్ నెంబర్,కులం, ఇంటిలో నివసిస్తున్న వారి జనాభా, నల్లా ఏ విధంగా వస్తున్నది, ఇంటి యజమాని ఫోటో, నల్లా వలన ఏమైనా సమస్యలు ఉన్నాయా వంటి అంశాలను సేకరిస్తుందని తెలిపారు. ఈ వివరాలను ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1169 లాగిన్స్ ద్వారా పంచాయతీ కార్యదర్శులు, వివోలు, సి సిలు, ఫీల్డ్ సహాయకులు గ్రామ, మండల పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో సర్వే చేయడం జరుగుచున్నది తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలో 2,21,283 ఇండ్లకి గాను ఇప్పటివరకు 30,787 ఇండ్ల సర్వే పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ మహాశక్తి దేవాలయ చతుర్దశ వార్షికోత్సవ మహోత్సవం..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని చైతన్యపురిలో శక్తివం తమైన ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి, శ్రీ లక్ష్మీగణపతి, శ్రీ అనంత నాగేంద్ర స్వామి దేవత మూర్తులతో కొలువైన దివ్య, మహిమాన్విత క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయ చతుర్దశ (14) వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు మంగళవారం రోజున శ్రీశ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం 4:30 గంటలకు శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారికి, శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు, అనంత నాగేంద్ర స్వామి వారికి జగద్గురువుల కరకములచే పంచామృతాభిషేకం, ఉదయం 8 గంటలకు స్వస్తి పుణ్యా వాచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతోభద్ర మండలం, లక్ష్మీ గణపతి హెూమము, రుద్ర సహిత చండీ హెూమం, పూర్ణాహుతి, మంత్రపుష్పం కార్యక్రమాన్ని చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఈ సందర్భంగా జగద్గురువు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామి అనుగ్రహ భాషణం చేశారు. దేవాలయం అంటేనే స్ఫూర్తి కేంద్రం లాంటివన్నారు. ప్రతి ఒక్కరూ పెద్ద దేవాలయాలనే కాకుండా చిన్నచిన్న దేవాలయాలను కూడా సందర్శించి, ఆ దేవాలయాల అభివృద్ధి కోసం తోచిన సహాయం చేయాలన్నారు. మనం ఆచరించే నాలుగు ధర్మాలతో పాటు ఐదో ధర్మాన్ని కూడా ఆచరించాలని, ఆ ఐదో ధర్మమే సమాజదేవోభవ అని చెప్పారు. సమాజంలో అనేక సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యల పరిష్కారం కోసం మన వంతు కృషి చేసి మంచి చేయగలిగితే పుణ్యమవుతుందన్నారు. భారతీయ సంస్కృతి శ్రేష్టమైందని, ఆచారాలు, సాంప్రదాయాలు ఎంతో విశిష్టత కలిగినవన్నారు. అందుకే భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలు కూడా ఆచరిస్తున్నాయన్నారు. మన సంస్కృతి ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.



# ధరణి సమస్యలకు 10 రోజుల డెడ్ లైన్ విధించిన సీఎం

**– ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్**

**సూర్య కరీంనగర్ టౌన్**

ధరణి సమస్యల పరిష్కారానికి 10 రోజుల డెడ్ లైన్ ను సీఎం రేవంత్ రెడ్డి పెట్టిన సమస్యలు పరిష్కారం కాలేదని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. కరీంనగర్ ప్రెస్ భవన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ధరణి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం రెవెన్యూ అధికారులకు ఆదేశించి ప్పటికీ లక్షకు పైగా ఫైల్స్ ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. మార్చి ఒకటి నుంచి 17 వరకు స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం ద్వారా ధరణి సమస్యల అర్జీలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు, ముఖ్యంగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చిన ప్పటికీ వారు తగు చర్యలు తీసుకోలేద న్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా స్పెషల్ డ్రైవ్ ఆపి సామాన్య పద్ధతి లోని ఫైల్స్ పరిష్కరించాలని ఆదేశించినప్పటికీ అవి జరగలేదన్నారు. మే 13 పోలింగ్ తర్వాత రెవిన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి జూన్ 4 లోపు



ధరణి సమస్యలన్నీ పరిష్కరించాలని రెవిన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు కాని ఆ విషయం బయటకు రాకుండా రెవెన్యూ అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారని చెప్పారు. ఇవన్నీ సీఎం దృష్టికి వెళ్ల నందున 10 రోజుల్లో ధరణి సమస్యలను పరిష్కరించాలని డెడ్ లైన్ విధించి ఆ లోపు ధరణి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారని అన్నారు. రెవిన్యూ అధికారులు ఇలా ప్రభుత్వ ఆదేశాలను ఎందుకు పాటిస్తాలేరని ధరణి బాధితులు అడుగుతున్నారని తెలిపారు. ధరణి ప్రోగ్రాం ను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద కుట్రతో ఏర్పాటు చేసింది అన్నారు. దాంతో మన రెవెన్యూ డిపార్ట్మెంట్ పెద్ద అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఉన్నవారు వేల ఎకరాల భూములను గుంజుకునే ప్రయత్నం చేశారని అన్నారు.

టిఆర్ఎస్ ప్రభుత్వం యాక్ట్ 2020 ద్వారా పాత ఆర్ఓఆర్ యాక్ట్ 1971 ని రద్దు చేసిందన్నారు. ధరణి అనే పోర్టల్ పద్ధతి ద్వారా లేనిపోని సమస్యలు సృష్టిం చి 22 లక్షల ఎకరాల భూములను సమ స్య ఆత్మకంగా తయారు చేశారన్నారు. 2023 జూన్ 10 న కరీంనగర్ లో ధరణి ఒక చీడ పీడ అనే సదస్సును ఏర్పాటు చేసి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని ప్రజలకు ఒక పిలుపునివ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం మారిన తర్వాత అధికారులు ప్రభుత్వం ని కి సహకరించడం లేదన్నారు. కనుక పెద్ద ఎత్తున ప్రజలు ప్రజాసంఘాలు, రెవెన్యూ అధికారులపై, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ల పై తిరుగుబాటు చేస్తారని అన్నారు. ఇప్పటి అయిన ధరణి సమస్యలను రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని ప్రజామిత్ర డిమాండ్ చేస్తుందన్నారు. రానున్న పరిణామాలకు రెవిన్యూ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంద న్నారు. ఈ 4 సంవత్సరాల కాలంలో 100 ల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ధరణి సమస్యలకు పరిష్కారం చూపించాలని కొరివి వేణుగోపాల్ కోరారు.

## జూలై కరీంనగర్‌లో జరిగే ఐద్వా రాష్ట్ర శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

**–ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి**

**సూర్య కరీంనగర్ టౌన్**



కోతి రాంపూర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో జిల్లా కమిటీ సమావేశం రోజా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు కరీంనగర్ పట్టణంలో నిర్వహించడం శుభ పరిణామం అని, రాష్ట్ర కమిటీ కరీంనగర్ జిల్లాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. మహిళల పట్ల రోజు రోజుకు అఘైత్యాలు,లైంగిక వేధింపులు,వరకట్న వేధింపులు పెరుగుతున్నాయని ప్రభుత్వాలు కొత్తగా కఠిన చట్టాలనురూపొందిం చడంలోను,ఉన్న చట్టాలనుఅమలు చేయడంలో విఫలం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనలు జరిగినప్పుడే తూ,తూ మంత్రంగా పర్యటనలు చేసి చేతులు దులుపుకుంటున్నారని, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి నేరాలను నియంత్రించాలని అన్నారు. ఐద్వా నిరంతరం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కృషి చేస్తుందని,ఆర్థిక, సామాజికంగా,రాజకీయంగా మహిళలు ఉన్నత స్థితికి చేరుకునే విధంగా రాష్ట్ర స్థాయి క్లాసులను కరీంనగర్ జిల్లాలో నిర్వహించి, మహిళా సమస్యలను చర్చించి రానున్న రోజుల్లో మహిళా సమస్యల పట్ల మరింత ఉధృత పోరాటాల నిర్వహించడానికి రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు కరీంనగర్ లో నిర్వహిస్తున్నామని జిల్లావ్యాప్తంగా ఉన్న శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు,వ్యాపార వర్గాలు ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కే. స్వరూప,దేవేంద్ర,రోజారాణి పాల్గొన్నారు

## మంచినీటి నల్లాల సర్వేను గ్రామాలలో అంగన్వాడీలకు అప్పగించడం పునరాలోచించాలి

**– ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టేకుమల్ల సమ్మయ్య**

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లాలోని అంగన్వాడి టీచర్లకు గ్రామ పంచాయతీలలో మిషన్ భగీరథ మంచినీళ్ల నల్లా కలెక్షన్ల సర్వే చేసి ప్రభుత్వ యాప్ ద్వారా రోజు వారి డేటాను ప్రభుత్వానికి ఇవ్వాలని అంగన్వాడీ టీచర్లకు ఆదేశాలు జారీ చేసి వారితో సర్వేలు చేయించడం సరైనది కాదని వెంటనే ఈ నిర్ణయాన్ని వెనిక్కి తీసుకోవాలని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టేకుమల్ల సమ్మయ్య అధికారులను కోరారు. క్షేత్ర స్థాయిలో ఆచరణకు సాధ్యం కానీ సర్వేలను అంగన్వాడీల కు అప్పగించి వారిపై పని భారాన్ని మోపడం వల్ల ఉపయోగం ఉండదని ఎవరు చేసే పని వారే చేయాలని ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో చేయించాలన్నారు. జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు ప్రారంభమవుతున్న క్రమంలో అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను చేర్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయకుండా అంగన్వాడీ టీచర్లతో మిషన్ భగీరథ నల్లాల సర్వే చేయించడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు అంగిన్వాడీ లను వెంటనే మిషన్ భగీరథ సర్వేలను చేసి కార్యక్రమాన్ని నిలిపి వేయాలని,అలాగే జిల్లాలో మిషన్ భగీరథ మంచినీటి నల్లాలు ఏ గ్రామంలో కూడా పైపులు పగిలిపోయినవి ఎక్కడ కూడా నల్లాల ద్వారా మంచినీరు రానినటువంటి పరిస్థితి ఉన్నదనే విషయం పై ముందుగా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం గ్రామీణ ప్రాంతాలలో మిషన్ భగీరథ నల్లాలు ఎన్ని గ్రామాలకు మంచినీళ్ల సౌకర్యం ఉన్నదా లేదా అని గ్రామ కార్యదర్శుల ద్వారా తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. అంగన్వాడీలటీచర్ల కు ఐసిడిఎస్ పనులను పక్కకు ఉంచి మిషన్ భగీరథ పనుల సర్వేలను పూర్తిగా నిలిపివేసి కేంద్రాలకు పిల్లలు వచ్చే విధంగా ప్రోత్సహించి ఐసిడిఎస్ పనులను మాత్రమే అప్పగించాలని సమ్మయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ గుండె పోటుతో మహిళ మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ముత్తారం మండలం లక్కారం గ్రామ పంచాయితీ పరిధిలోని ఖాజీపల్లె గ్రామానికి చెందిన మణెమ్మ(57) మంగళవారం ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ గుండెపోటుతో మృతి చెందింది. గోధావరిఖని డిపోకు చెందిన బస్సు కాల్వ శ్రీరాంపూర్ వయా జమ్మికుంటకు వెల్లే ఆర్టీసీ బస్సులో మణెమ్మ స్వగ్రామం ఖాజీపల్లెలో తన కోడలు లతతో కలిసి బస్సులో ప్రయాణిస్తూ కాల్వశ్రీరాంపూర్ బందువుల ఇంటికి బయలు దేరింది. మార్గ మధ్యలో మణెమ్మ అస్వస్థతకు గురైంది. కండక్టర్ గమనించి కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మణెమ్మ మృతి చెందినట్లు పేర్కొన్నారు. మణెమ్మ మృతి చెందినట్లు బందువులకు సమాచారం అందించారు. కాల్వశ్రీరాంపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాపు చేసున్నారు.

## రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

**– తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి**

**సూర్య కరీంనగర్ టౌన్**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం ఉన్న చట్టాలను పగడ్బందీగా అమలు చేస్తూ కొత్త చట్టాలను తీసుకురావాలని, ఆత్మహత్యలను అరికట్టి వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున బాసిర సంపత్ రావు అధ్యక్షతన ముకుంద లాల్ మిశ్రాభవన్లో జరిగింది. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమవుతున్న దృష్ట్యా బ్యాంకుల ద్వారా రైతుల పెట్టుబడికి రుణాలు ఇవ్వాలని ఈనెల 12, 13 తేదీల్లో బ్యాంకుల ముందు ధర్నాలు నిర్వహిస్తామని ఈ ధర్నాలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఖరీఫ్ సీజన్ గాను రైతు భరోసా కింద ఎకరానికి 7500 వెంటనే జమ చేయాలని, కౌలు రైతులకు ఎకరానికి 12000 జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ నిర్ణీత గడువులోగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కల్తీ ఎరువులు పురుగు మందులు అరికట్టాలని, పత్తి విత్తనాలను కొంతమంది వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతున్నారని సాంకేత్ అనే పత్తి విత్తన ప్యాకెట్లను డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు 2000 నుండి 3000 వరకు బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారన్నారు వెంటనే వారిపై సంబంధిత శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సరిపడా నాణ్యమైన కల్తీ లేని అన్ని రకాల విత్తనాలను మార్కెట్లో రైతుకు సౌలభ్యంగా దొరికే విధంగా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని పెట్టుబడికి రెండింతలు కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా, రైతు ఆత్మహత్యలు లేని దేశంగా చూడాలని అందుకు తగ్గట్టుగా సమగ్రమైన చట్టాలు రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరలు చట్టాన్ని అమలు చేయాలన్నారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు నెలకు 5000 పెన్షన్ ప్రకటించి అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఎం వాసుదేవరెడ్డి. జిల్లా నాయకులు బాసిర సంపత్ రావు, శీలం అశోక్ ,వరాల రవికుమార్, పిట్టల తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, గంగారెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ అధికారులపై ఫిర్యాదు

**సూర్య హుజురాబాద్**

హుజురాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న పంచాయతీరాజ్ అధికారులు పట్టించుకోవడంలేదని వారిపై చర్య తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కి మంగళవారం ఫిర్యాదు చేసినట్లు యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ తెలిపారు. అక్రమ నిర్మాణాల రికట్టాలని డిపిఓడిఎల్పిఓ ఇతర అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ వారి నుంచి ఎలాంటి స్పందన రావడంలేదని వెంటనే సమగ్ర విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను ఆపాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## బండి సంజయ్‌కు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా మున్నూరు కాపు సంఘం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మున్నూరుకాపు సంఘం సమావేశాము మంగళవారం జిల్లా మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహమునందు జరిగినది. ఈ సమావేశాములో నూతనంగా కేంద్రములో ఏర్పడిన ప్రభుత్వములో మున్నూరుకాపు ముద్దు బిడ్డ బండి సంజయ్ హెూంశాఖ సహాయ మంత్రిగా నియమితులైన సందర్భముగా వారిని యావత్ జిల్లా మున్నూరుకాపు కులబంధువుల తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఇట్టి పదవిలోనియమించిన ప్రధాని నరేంద్ర మోడికి, అమిత్ షాకి కృతజ్ఞతలు తెలియజేశారు. బండి సంజయ్ ద్వారా దేశ, రాష్ట్ర ప్రజలకు అంతా మంచి జరుగాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని కొరుకుంటు తీర్మాణము చేయనైనది. ఇట్టి కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు బొమ్మరాధాక్రిష్ణ, ప్రధాన కార్యదర్శులు నలువాల రవీందర్, చల్ల హరిశంకర్, ఉపాధ్యక్షులు కర్ర రాజశేఖర్, పసుల మహిపాల్, హాస్టల్ ఇన్చార్జ్ ముప్పిడి బాలకృష్ణ, కుల పెద్దలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన రాపర్తి ప్రసాద్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంన గర్ పార్లమెంట్ సభ్యులు , కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా నియమితులైన నేపథ్యంలో మంగళవారం రోజున బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్ ఢిల్లీలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాపర్తి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ రాజకీయ ప్రస్థానం బిజెపి కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని కట్టుబడి సామాన్య కార్యకర్త నుండి కేంద్రమంత్రి స్థాయి వరకు బండి సంజయ్ కుమార్ రాణించగలిగారన్నారు.

## కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య చిగురుమామిడి**



మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కౌశిక రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు కాంగ్రెస్ శ్రేణులు. మంగళవారం మండలంలోని చిన్న ముల్కనూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై దిష్టిబొమ్మను దహనం చేసి కౌశిక రెడ్డి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నోరు అదుపులో పెట్టుకున మాట్లాడాలని హెచ్చరించారు. వెంటనే తమ నాయకుడికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జెల రాములు,ముస్కు ప్రభాకర్ రెడ్డి,మర్రి కొమురయ్య,ఇరుకులానందం, పైడిపల్లి సతీష్ గౌడ్,బరిగేల మధుకర్,జంగం శేఖర్,నవీన్, వెల్డింగ్ రమేష్,వంగపల్లి సాయిలు, రంగపల్లి శ్రీధర్,శివరాజ్,తలారి శ్రీనివాస్,చిలువే రు వెంకటేష్ పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

బుధవారం 12 జూన్ 2024 5


# గ్రంథాలయాలతోనే జ్ఞానం పెంపొందుతుంది

**– జిల్లా గ్రంథాలయ అధికారి ఏ వి ఆర్ రాజు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గ్రంథాలయాలతోనే జ్ఞానం పెంపొందుతుందని జిల్లా గ్రంథాలయ అధికారి ఏ వి ఆర్ రాజు అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని గ్రంథాలయం ను పరిశీలించారు. పాఠకులను అడిగి గ్రంథాలయములోని సమస్యలను తెలుసుకున్నారు. గ్రంథాలయ సమస్యల గురించి పాఠకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత వాసులకు విజ్ఞానము కొరకు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలి అన్నారు. విద్యార్థుల పోటీ పరీక్షల కోసం పుస్తకాలు, అన్ని రకాల పుస్తకాలు, పత్రికలు గ్రంథాలయాలు అందుబాటులో ఉంటాయి అన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ ఆదేశాల ప్రకారం గ్రంథాలయమును ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది అన్నారు. ఈ గ్రంథాలయములో గతంలో 10 గంటలకు తెరిచేది అన్నారు. పాఠకుల కోరిక మేరకు బుధవారం నుంచి ఉదయం ఎనిమిది గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి 7 గంటల వరకు గ్రంథాలయం తెరిచి ఉంటుంది అన్నారు. గ్రంథాలయంలో పనిచేసే స్వీపర్ కు కూడా జీతం పెంచేందుకు సంబంధిత పై అధికారుల దృష్టికి తీసుకుపోతాను అన్నారు. నూతన గ్రంథాలయ నిర్మాణమునకు ప్రభుత్వం డి ఎం ఎఫ్ టి నిధుల కింద 23 లక్షలు మంజూరు చేసిందని పాఠకుల కోరిక మేరకు ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయమును తొలగించి క్రొత్త గ్రంథాలయం ఈ స్థలములో కట్టేందుకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోతాను అన్నారు. గ్రంథాలయాలలో గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగ నియమకాలు జరగలేదని ప్రస్తుతం లైబ్రరీయన్ ఉద్యోగాల నోటిఫికేషన్ కోసం మా రాష్ట్రస్థాయి అధికారులు సీఎం దృష్టికి తీసుకుపోనున్నారు అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ గ్రంథాలయమును ఉపయోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గఫార్, సంపత్ సదానందం దితరులు ఉన్నారు.

## నకిలీ పత్తి విత్తనాలపై ప్రత్యేక నిఘా

**–జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి**

**సూర్య -పెద్దపల్లి రూరల్**



రైతులకు నకిలీ పత్తి విత్తనాలు, ఎరువులు విక్రయించిన వారిపై ప్రత్యేక నిఘంటుం దని, విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి హెచ్చరించారు. పెద్దప ల్లిలోని విత్తనాలు ఎరువులు పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అలివేణి డిఏఓ లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డి ఏ ఓ మాట్లాడుతూ విత్తనాల డీలర్లు ఒక రైతు కు నాణ్యమైన విత్తనాన్నే విక్రయించాలని, రైతులు విత్తనాలు కొనుగోలు చేసి న వెంటనే వాటికి రసీదు లు ఇవ్వాలని అన్నారు. విత్తన నిల్వ రిజిస్టర్లను సరిగ్గా నిర్వహించాలని తెలిపారు, స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు . పత్తి విత్తనాలకు వ్యవసాయ శాఖ జారీ చేసిన వివరాలతో ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. కొనుగోలు చేసిన దుకాణంలో అడిగి రసీదులు పొందాలని రైతులకు సూచించారు.

## అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బడిబాట

**సూర్య మంథని రూరల్**



మంథని మండలం గాజుల పల్లిగ్రా మంలోని అంగన్వా డీ కేంద్రం-1 లో బడిబాట కార్యక్రమాన్ని మంగళ వారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు, తల్లిదం డ్రులకు ప్రీస్కూల్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్ రజిత, అంగన్వాడి టీచర్ నగునూరి సునీత లు మాట్లాడుతూ 3 సంవత్సరాల వయస్సు నుండి 5 సంవత్సరాల పిల్లల్ని ప్రైవేట్ స్కూల్లకు పంపించకుండా అంగన్వాడి కేంద్రానికి పంపించాలని కోరారు. బడి ఈడు పిల్లలను బడిలో తప్పకుండా చేర్చాలని, ప్రభుత్వ పాఠశాలను ఆదరించి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని నినాదాలు చేస్తూ గ్రామంలో ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయా స్వరూప, ప్రీస్కూల్ తల్లులు పాల్గొన్నారు.

## జూన్ 12న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల ధ్రువపత్రాల పరిశీలన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జూన్ 12న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు స్పెషల్ ఎడ్యుకేషన్ బీఈడి అర్హత కలిగిన వారి దృవపత్రాల పరిశీలన ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి మంగళవారం తెలిపారు. సర్వీస్ బుక్, ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో బుధవారం ఉదయం 10 గంటలకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం లోనిర్వహించుధ్రువపత్రాలపరిశీలనకార్యక్రమానికి హాజరుకావాలని అన్నారు.

## ఉచిత శిక్షణతో నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలి

**– ప్రాజెక్టు లీడర్ రాజేంద్ర**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రోడక్టివిటీ కౌన్సిల్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఇస్తున్న ఉచిత ఉపాధి శిక్షణ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమలో నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలని ప్రాజెక్ట్ లీడర్ రాజేంద్ర అన్నారు. మంగళవారం పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ లో నమోదు అయినా కార్మికుల పిల్లలకు ఉచితంగా కేరిర్ గైడెన్స్, రెస్యూమ్ తయారీ పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ఇంచార్జి రాజేంద్ర, ఎపిపిసి ప్రాజెక్ట్ ఇంచార్జి ప్రకాష్ లు హాజరై పలు సూచనలు చేసారు. భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో 41 రకాల కంప్యూటర్ కోర్సులను, యాప్ ద్వారా ఉచితంగా శిక్షణ అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. అనంతరం 238 మంది విద్యార్థుల కు సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి రాజేంద్ర, ప్రకాష్, వంశీ కృష్ణ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించాలని వినతి

**– జమునిసిపల్ కార్యాలయం తరలిన లక్ష్మీనగర్ వాసులు**

**సూర్య పెద్దపల్లి టౌన్**



చాలా యేళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యను పరిష్క రించాలని లక్ష్మీనగర్ కాలనీవాసులు మునిసిపల్ అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం మునిసి పల్ కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలివెళ్ళి అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పెద్దపల్లి మునిసిపల్ పరిధిలోని రంగంపల్లి 10వ వార్డు లక్ష్మీనగర్ కాలనీలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని వాపోయారు. చెరువులు, వాగులు, బావుల్లో నీరు సమృద్ధిగా ఉన్నప్పటికీ తాము మాత్రం మంచినీటి ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించుకోవలసి వస్తున్నదని వాపోయారు. రంగంపల్లి గ్రామపంచాయతిగా ఉన్నప్పుడు వేసిన పైపులైనుల వల్ల నీటి సరఫర జరగడంలేదని, వాటి స్థానంలో కొత్త పైపులైనులు వేసి సమస్యను పరిష్క రించాలని అధికారులకు కోరారు. ప్రతి రోజు మిషన్ భగీరథ, మున్సిపల్ పంపుల ద్వారా నీటిని సరఫరా చేయాలని మున్సిపల్ కార్యాలయం మేనేజర్ శివప్రసాదుకు విన్నవించారు. అదేవిధంగా నూతనంగా నిర్మించుకున్న ఇండ్లకు మిషన్ భగీరథ, మున్సిపల్ మంచినీటి పంపుల కనెక్షన్లు బిగించాలని కోరారు. కాలనీవాసుల గోసలు విన్న శివప్రసాద్ స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వారు చెప్పారు. అధికారులను కలిసిన వారిలో లక్ష్మీ నగర్ హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పోశం, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, వర్కింగ్ జనరల్ సెక్రటరీ సత్యనారాయణతో పాటు కార్యవర్గ సభ్యులు సుగుణాకర్ రావు, బాపు గౌడ్, మదర్ ఉన్నారు.

## కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లా నుంచి కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను, ఇస్రో ఆధ్వర్యంలో యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాంకు ఎంపికైన విద్యార్థినినీ మంగళవారం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ అభినందించారు.పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ మెరుగుపర్చుకోవచ్చునని కలెక్టర్ అన్నారు. గత నెల 19న గోవాలోనీ మనోహర్ పారీకర్ ఇండోర్ స్టేడియంలో యూనివర్సల్ 369 షోటోకాన్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2024 పోటీలలో సుల్తానాబాద్ మండలం మంకీ ఫిస్ట్ కుంగ్ ఫు అకాడమీ నుండి మాస్టర్ జి. సతీష్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి జి.హర్ష వర్ధన్, జడ్.పి.హెచ్.ఎస్ సుల్తానాబాద్ విద్యార్థి ఇ.అభినయ్ లు గోల్డ్ మెడల్స్ సాధించగా, ఓదెల మండలం డ్రాగన్ కుంగ్ ఫు గ్రాండ్ అకాడమీ నుండి మాస్టర్ నందన్ ఆధ్వర్యంలో శిక్షణ పొంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మే 13న నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ హైదరాబాద్ నందు ఇండియన్ స్పేస్ రీఛార్జ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ఆధ్వర్యంలో నిర్వహించిన యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం యువిక-2024 కు ఎంపికైన జిల్లా కేంద్రం రాగినేడు జడ్పీహెచ్ పాఠశాల 9వ తరగతికి చదువుతున్న రంగు కీర్తన, రాగినేడు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు చాట్ల ఆగయ్య, పీఈటీ శ్రీనివాస్, గైడ్ టీచర్ జగదీశ్వర్ రెడ్డి లను కలెక్టర్ అభినందించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఈటి లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 21న హైదరబాద్‌లో మాదిగశక్తి సమావేశం

**– బ్రోచర్ల ఆవిష్కరణకు పలువురికి ఆహ్వానం**

**సూర్య పెద్దపల్లి టౌన్**



ఈనెల 21న హైదారాబాద్ సోమాగూడ ప్రెస్క్లబ్‌లో ఉదయం 9గంటల నుండి మధ్యా హ్నం 1గంటల వరకు మాదిగ శక్తి సమావేశం నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్నీ తెలిపారు. సమావేశం లో నిర్వచించే మాదిగశక్తి సుస్థిర లక్ష్యాల బ్రోచర్ ఆవిష్కరణ, రాష్ట్ర కమిటీ ఏర్పాటు ఉంటుందని పేర్కొన్నారు. సమావేశానికి హాజరు కావాలని ఉస్మానియా విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ కాశీమ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు లను మంగళవారం హైదరాబాద్లో వేర్వేరుగా కలిసి ఆహ్వానించారు. విద్యార్థులు, యువతీ యువకులు, కార్మిక, కర్షకులు, కవులు, కళాకారులు మేదావులు, వివిధ మాదిగ సంఘాల నాయకులు హాజరై మాదిగ శక్తి నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాలలో మాదిగల వాటా కోసం రాజ్యాంగ బద్ధంగా నిర్వచించే కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సురేందర్ సన్ని కోరారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరా పై ఇంటింటా సర్వే

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్దకల్వల, రంగాపూర్, సబ్బితం గ్రామాల్లో ఇంటింటా మిషన్ భగీరథ నీటి సరఫరా పై ఎంపీవో సుదర్శన్ , పంచాయతీ కార్యదర్శి ఇంటింటా సర్వే నిర్వహించారు. ప్రతి ఇంటికి కనెక్షన్ ఉందా, లేదా.. మంచి నీరు వస్తున్నాయా తదితర వివరాలను మిషన్ భగీరథ యాప్ లో ఆధార్ కార్డుతో పాటు సెల్ ఫోన్లో పొందుపరుస్తున్నారు.

# కేశవపట్నంలో కనుల పండుగగా ఎల్లమ్మ జాతర

**- జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**సూర్య శంకరపట్నం**

మానకొండూర్ నియోజకవర్గంలోని శంకరపట్నం మండలంలోని కేశవపట్నం గ్రామ ఎల్లమ్మ జాతర లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎల్లమ్మ తల్లి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. జాతర కన్నుల పండుగగా సాగింది. అనంతరం ఎమ్మెల్యే కు గౌడ సంఘం నాయకులు చాలువల తో సన్మానించారు. మంగళవారం సాయంత్రం ప్రధాన ఘట్టమైన పోతురాజుల గాగు పిల్లలతో కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.



చల్లంగా చూడు ఎల్లమ్మ తల్లీ అంటూ తలపై బోనాలు పెట్టుకొని భక్తుల కేరింతలు,జయ జయ ధ్వానాలతో ఆలయ ప్రాంగణం మార్మోగిం ది. ఒకవైపు మేళతాళాలు, డప్పు చప్పుళ్లు, సవారి నిండిన మహిళలు మరో వైపు నడుస్తుండగా... పదిహేను నిమిషాలపాటు జరిగిన గావ్ కార్యక్రమానికి భక్తజనం పులకించిపోయారు. ఈ వేడుకల్లో గుర్రం శ్రీనివాస్ గౌడ్, గుర్రం రామస్వామి గౌడ్, బొంగుని తిరుపతి గౌడ్, గుర్రం శ్రీకాంత్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పంజాల సంపత్ గౌడ్, గుర్రం బుచ్చయ్య, గుర్రం వెంకటేశం, తాళ్లపల్లి శీను, బుర్ర సంపత్ గౌడ్ , పంజాల పరశురాములు గౌడ్, బొంగుని శ్రీనివాస్ గౌడ్, బొంగోని అభిలాష్ గౌడ్, గొడిశాల రాయ కొమురయ్య, గుర్రం మల్లయ్య, గుర్రం నారాయణ, గుర్రం శరత్, గడ్డం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి రోడ్డు నిర్మాణంకు నిధులు మంజూరు

**- మాజీ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు..**

**- దశాబ్దాల కల నెరవేరిందన్న గ్రామస్తులు**

**సైదాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సోమారం గ్రామ పరిధిలోని గర్రెపల్లి రోడ్డు నిర్మాణం కోసం 2కోట్ల 18లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయిం చిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు గర్రెపల్లి ప్రజలు ధన్యవాదాలు తెలియజే శారు. మంగళవారం గ్రామస్తులు గర్రెపల్లి కు వేసిన రోడ్డును పరిశీలించారు. రోడ్డు నిర్మాణం పూర్తి అవ్వడంతోమాజీ ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేశారు.గతంలో వర్షం పడితే గర్రెపల్లి నుండి బయటి గ్రామాలకు వెళ్లే పరిస్థితి లేకపోయేదని రోడ్డు నిర్మాణం బ్రిడ్జి నిర్మాణం పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతుండడంతో సంతోషంగా ఉందన్నారు. గర్రెపల్లెకు రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా నిరంతరం తమకు వెన్నట్టు ఉండి తమ సమస్యలను పత్రికల ద్వారా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేసిన జర్నలిస్టులకు గర్రెపల్లి ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీసర్పంచ్ పైడిమల సుశీల తిరుపతి గౌడ్,కందుల అంజి, దోకిడి తిరుపతి,వర్ణే మోహన్ రావు,తిరుపతి,రాజాబాబు,కుమారస్వామి,తదితరులు ఉన్నారు.

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కుమార్ నియామకం పట్ల ఆర్యవైశ్యుల సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిజెపి జాతీయ ప్రధాన కార్యద ర్శి, పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా నియమి తులైన శుభ సందర్భాన్ని పురస్క రించుకొని కరీంనగర్ ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వంగల పవన్ ఆధ్వర్యంలో టవర్ సర్కిల్లో, ప్రకాశం గంజ్ వద్ద సంబరాలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు టపాసులు పేల్చి , మిఠాయిలు పంపిణీ చేశారు. సామాన్య కార్యకర్తనుండి కేంద్ర మంత్రి స్థాయికి సంజయ్ కుమార్ రాణించడం సంతోషకరమన్నారు. ఆర్యవైశ్య సంఘం పక్షాన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.ఈకార్యక్రమంలోఆర్యవైశ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్న కృష్ణ , రాష్ట్ర నాయకులు వంగల పవన్ , పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి సుద్దాల వెంకటేశ్ , అదనపు ప్రధాన కార్యదర్శి కొంజర్ల శ్రీకాం త్ , ఉపాధ్యక్షులు అల్లంకి సంతోష్ రాజు , సురేష్ , కైలాస నవీన్ లతోపాటు బిజెపి సీనియర్ నాయకులు హరికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిలా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కలెక్టర్, లోక్ సభ ఎన్నికల అధికారి ఎన్నికల అధికారి యాస్మిన్ పాషా తెలంగాణ కళాశాల కమిషనరేట్ హైదరాబాద్ వారి తరపున ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, సెక్టార్ ఆఫీసర్లు, అధ్యాపకులు సన్మానించారు. లోక్ సభ ఎన్నికలను దిగ్విజయంగా నిర్వహించినందుకు, కొలువాయిలో వంద శాతం ఓటింగ్ నమోదు చేసినందుకు అభినందనలతో కలెక్టర్ కు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్, సెక్టార్ ఆఫీసర్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఆవిష్కృత్ 2024

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటెనరీ కాలనీ లోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఆవిష్కృత్ 2024 సాంకేతిక పండుగ మంగళవారం అట్టహా సంగా ప్రారంభమైంది. ఇట్టి ఫెస్టు కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. రెండు రోజుల పాటు జరిగే సాంకేతిక పండుగకు కళాశాల ప్రాంగణం ముస్తాబైంది. విద్యార్థుల కేరింతల నడుమ నాన్ టెక్నికల్ ఈవెంట్స్ జరిగాయి. ఇతర కళాశాలలకు చెందిన విద్యార్థులు టెక్నికల్, నాన్ టెక్నికల్ ఈవెంట్స్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. టెక్నికల్ ఈవెంట్స్ లో మోడల్ మేకింగ్, పిపిటి, డ్రోన్ అసెంబ్లింగ్, సర్వేయింగ్, కాంక్రీట్ డిజైన్, ప్రాజెక్ట్ ఎక్స్పో, స్క్రంబుల్డ్ కోడ్, కోడ్ కింగ్, రిలే కోడ్, మేజ సిల్వర్, టెక్టానింగ్ మెమ్స్, సబ్మేషన్ ఎక్స్పో, ఎక్స్ప్లోరింగ్, క్విజ్, మైన్ ఎక్స్ప్లోరియా, జియో ఓరియల్, ప్రహలిక, ఫ్రాక్స్టోటర్ లాంటివి విద్యార్థులు ఏర్పాటు చేశారు. నాన్ టెక్నికల్ లో టగ్ ఆఫ్ వార్, సాంగ్ డెడికేషన్, స్టాండ్ అవుట్, షూటింగ్ మానియా, ఫిష్ స్పా, ఎస్కేప్ రూం, స్నేక్ అండ్ లాడర్, రోజ్ డెడ్కేషన్లతో అలరించారు. ఇఇఇ విభాగ అధిపతి ఆర్ దుర్గారావ్ కార్యక్రమానికి కన్వీనర్గా వ్యవహరిస్తుండగా మైనింగ్ విభాగ అధిపతి శర్మ, డిఇఇ సతీష్, ఆఫీస్ సూపరింటెండ్ రవికుమార్, లైబ్రరీ ఇంచార్జి రమణ, పరిపాలనాధికారి సుమన్, అధ్యాపకులు, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ ఎ.మేఘన, పి.విశిష్ట, ఎస్. సింధు రెడ్డి, ఎస్.మానస, జి.కౌశిక్, ఎం.చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## 2024-25 విద్యా సంవత్సరాన్ని విజయవంతం చేయండి

**- మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి**

**సూర్య మంథని**



2024 - 25 విద్యా సంవత్సరం జూన్ 12 నుండి మొదలవుతున్న సందర్భంగా ఈ విద్యా సంవత్సరాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కలసి కట్టుగా విజయవంతం చేయాలని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి పిలుపునిచ్చారు. ఇప్పటికే మంథని మండలంలోని అన్ని పాఠశాలలకు ఏకరూప దుస్తుల పంపిణి, ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశామని వారు తెలిపారు.అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో పాఠశాల మౌలిక వసతుల పనులు వేసవి సెలవులలో వేగంగా జరిగాయన్నారు.ఈ నెల 6న మొదలైన బడిబాట కార్యక్రమం 19 వరకు కొనసాగుతుందని ఇప్పటి వరకు మంథని మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసారని ఇదే స్ఫూర్తితో మిగతా రోజుల బడిబాట కార్యక్రమాన్ని మరియు విద్యా సంవత్సరాన్ని విజయవంతం చేయాలన్నారు.మిగతా రోజుల బడిబాట కార్యక్రమంలో ఈనెల 12 న - పాఠశాల సంసిద్ధత కార్యక్రమం, 13 న - ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఎల్ ఐ పి కార్యక్రమాలు, 14 న - సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం,15 న - బాలిక విద్యా దినోత్సవం,18 న - డిజైటలైజేషన్ మరియు మొక్కలు నాటే కార్యక్రమం,19 న - స్పోర్ట్స్ కార్యక్రమాలు ఉంటాయని మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని వారు తెలిపారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు జరిపితే కఠిన చర్యలు

**- డాక్టర్ ఎస్ రజిత డిప్యూటీ డిఎంహెచ్ఓ**

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి, డా.ఏ సుమన్ మోహన్ రావు డిఎంహెచ్ఓ ఆదేశా నుసారం డా.ఎస్.రజి త,జిల్లాలోని అల్ట్రాసౌండ్ స్కాన్ సెంటర్ లను ఆకస్మిక తనికి చేసినారు.అందులో భాగంగా పిసిపిఎన్డిటి యాక్ట్ ను అనుసరించి స్కానింగ్ సెంటర్ లలో ఫామ్ ఎఫ్ లో గర్భిణీ స్త్రీపూర్తి వివరలను,వారి యొక్క స్కానింగ్ చేయడానికి గల కారణాలను పొందుపరుచాలని,స్కానింగ్ సెంటర్ ల యందు లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని అన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు చేసి వివరాలను చెప్పమని అడిగిన,ప్రోత్సహించిన వారికి మొదటి తప్పుకు చట్టప్రకారం 3 సం.రాలు జైలు శిక్ష,50 వేల జరిమానా విధించబడుతుందని, ఇదే నేరం తదుపరి చేసినట్లైతే 5 నుండి3 సం.రాల జైలు శిక్ష,లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని అన్నారు.రిజిస్ట్రేషన్ లేని స్కానింగ్ సెంటర్లు,పిసిపిఎన్ డిటి యాక్ట్ ప్రకారం వివరాలు నమోదు చేయవలసిందిగా లేనియెడల వారిపై చట్టరీత్యా చర్య తీసుకోపడుతుందని సూచించనారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఇ.బాలయ్య మహేష్ పాల్గొన్నారు.

## కిట్స్‌లో ఘనంగా వీడ్కోలు సమావేశం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగా పూర్ లోని ఇంజనీరింగ్ కళాశాల లో ఎలక్ట్రికల్ నాలుగో సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశం మంగళవా రం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ వివిధ రంగాలలో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని, విద్యార్థులు ఉద్యోగం వచ్చినప్పుడు దూర ప్రాంతంలో ఉన్నదని లేదా జీతం తక్కువగా ఉన్నదని చేరకుండా ఉంటే ఎక్కువ నష్టపోతారని చెప్పారు. విద్యార్థులు తాము చదివిన కళాశాలను, తల్లిదండ్రులను ఎప్పటికీ మరువరాదని, తల్లిదండ్రులకు సరైన సమయంలో సేవలు అందించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య మాట్లాడుతూ నూతన విద్యా విధానం ప్రకారం విద్యార్థులు మంచిగా చదవాలని (క్రిటికల్ థింకింగ్) సూక్ష్మ విశ్లేషణ చేసి సమాజానికి అవసరమైన సేవలు చేయాలని, సమాజ జీవన విధానంను నవీకరించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల రిజిస్టర్ డాక్టర్ వి. రాజేశ్వరరావు, డాక్టర్ యోగేష్ పుండలిక్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. వేణుగోపాల్, డాక్టర్ జి. మల్లయ్య, డాక్టర్ ఎమ్.వి. సతీష్ కుమార్, డాక్టర్ కె. ప్రవీణ్ కుమార్ రావు, రాకేష్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్‌పై దాడికి నిరసనగా స్టూడియోల బంద్

**సూర్య,చౌప్పదండి**



యాదాద్రి భువనగిరి జిల్లా పుట్ట పాక గ్రామంలో శుభకార్యంలో సెల్ఫోన్లో ఫోటో తీయని కార ణంగా ఫోటోగ్రాఫర్ పై భౌతిక దాడిని నిరసిస్తూ చొప్పదండి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఫోటో స్టూడియోలను బందు పాటించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు అజయ్ కుమార్ మాట్లాడుతూ శు భకార్యాల్లో కుటుంబ సభ్యులను బంధువులను ఫోటోలు తీస్తూ బిజీగా ఉండే ఫోటోగ్రాఫర్ ని తమను సెల్ఫోన్లో ఫోటో తీయాలని అడిగి తీయకపోవడంతో ఫోటోగ్రాఫర్ ని భౌతికంగా దాడి చేయడం దారుణమని అన్నారు. ఫోటోగ్రాఫర్ పై భౌతిక దాడి చేసిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి సామల కిషోర్, ప్రధాన కార్యదర్శి తెలికుంట వేణు ,మాజీ అధ్యక్షులు సిరిపురం శ్రీనివాస్, తాటి పెల్లి శివ, సభ్యుడు పెద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ పరికరాలు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో పనిచేసే బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్టు కార్మికులకు రక్ష ణ పరికరాలను కాంట్రాక్టర్ డి.తి రుపతి అందచేశారు. రక్షణ పరికరా లు అయినటువంటి టోపి,బూట్లు, చెమ్మస్ కార్మికులకు అందజేయడం జరిగింది. సూపర్ వైజర్ నాడెం శ్రీనివాస్, వేగోళపు సంతోష్, సెక్షన్ నాయకులు ఆర్.రాజేశం, పి.శ్రీనివాస్, పీ.భూమయ్య, ఏ.రాజేశం, బి.కుమార్,కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో గంజాయి దగ్ధం

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన నిషేధిత గంజాయిని జిల్లా డ్రగ్ డిస్పోజబుల్ కమిటీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. డ్రగ్ డిస్పోసల్ కమిటీ చైర్మన్,జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ నేతృత్వంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో నిషేధిత గంజాయిని శాస్త్రీయ పద్ధతిలో దగ్ధం చేశారు.పట్టణంలోని రగుడు వద్ద గల డంపు యార్డులో చేపట్టిన ఈ కార్యక్రమంలో 41 కేసులలో స్వాధీనం చేసుకున్న 36 కిలోల 436 గ్రాముల గంజాయిని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ సమాజాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద



సమస్యల్లో డ్రగ్స్ సమస్య ఒకటి అని అన్నారు.యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను చేజేతులారా నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో గంజాయి రవాణాను పోలీసులు సమర్థవంతంగా నిరోధిస్తున్నారన్న ఎస్పి, గంజాయి అక్రమ రవాణా పై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. జిల్లా పోలీసుల స్వాధీనంలో ఉన్న మిగతా గంజాయిని కూడా విడతల వారీగా చట్ట ప్రకారం శాస్త్రీయ పద్ధతుల్లో దగ్ధం చేస్తామని ఆయన వెల్లడించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారిపై పీడీ యాక్టు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య,డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ఐ యాదగిరి, టౌన్ సి.ఐ రఘుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్కారు బడిలోనే నాణ్యమైన విద్య

**సూర్య ఇల్లంతకుంట**



విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు సర్కారు బడి లోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పావని అన్నారు.మంగళవారం మండలంలోని తాళ్లపల్లి, పత్తికుంటపల్లె గ్రామాల్లో గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులతో కలిసి జయశంకర్ బడిబాట ర్యాలీ కార్యక్రమాన్ని పురవీధుల గుండా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పావని మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సర్కారు బడిలో చదివిన విద్యార్థులే 10 జి పి ఏ సాధిస్తున్నట్లు, గాలిపల్లి పాఠశాలలో ఎస్ ఎస్ సి లో ఈ సారి 100% ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, సాంబశివుడు, సుజాత, స్రవంతి, విద్యార్థులు వున్నారు.

## మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

– మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్.

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లి మండల కేంద్రంలో పేద ప్రజల రోగుల కోసం 30, పడకల ఆసుపత్రిని ఏర్పటు చేయాలి. ఎందుకంటే ఈ మండల కేంద్రంలో ఉన్న 23 గ్రామాల ప్రాంత ప్రజలు సరైన అందుబాటులో ఆసుపత్రి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఏదైనా ప్రమాదం జరిగినా, ఏదైనా రోగం వచ్చిన ప్రతి చిన్న సమస్యకు ఇటు వేములవాడ దూర ప్రాంతం, ఇటు కరీంనగర్ కు వెళ్లే పరిస్థితి బోయిన్పల్లి మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తే ఈ ప్రభుత్వం ఈ మండలాల ప్రజలకి ఎంతో సౌకర్యంగా ఉంటది. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరలో ఈ మండల కేంద్రంలో పేద ప్రజలకే 30 పడకల ఆసుపత్రిని ఏర్పడి చేయాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ తెలిపారు.

## స్వీట్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు

**సూర్య బోయినపల్లి**



కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పదవి వచ్చిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకోన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పర్ష రాములు, బిజెపి చొప్పదండి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, దళిత మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు,కిసాన్ మోర్చా మండలాధ్యక్షులు అమిరిశెట్టి గంగయ్య, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రాజూరి కిరణ్, బూత్ అధ్యక్షులు మెరుపుల గంగాధర్ గౌడ్, బొంగోని వినయ్ కుమార్,బుర్ర ప్రదీప్ కుమార్, మోడీ నిఖిల్, శ్రావణ పెల్లి అనిల్, పబ్బుల వినోద్, గైశెట్టి మహేష్, వేముల సాయి వరప్రసాద్, శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మురికి కాలువలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

**సూర్య సిరిసిల్ల టౌన్**



వర్షాకాలం దృష్ట్యా సిరిసిల్ల పట్టణంలోని ప్రధాన మురికి కాలువను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం జన అవసరాల వల్ల వేలువడే మురికి నీటితో నెహ్రూ నగర్,సుభాష్ నగర్, గాంధీనగర్,అంబేద్కర్ నగర్,శాంతినగర్ల మీదగా ప్రవహించే ప్రధాన మురికికాలువ వర్షాలకు కురిసిన నీరు,మురికి నీళ్లు కలసి ప్రధాన కాలువ ద్వారా ప్రవహించడం జరుగుతుందని ఈ కాలువలో పేరుకుపోయిన షిల్టు చెత్త ద్వారా స్థానిక ఇండ్లలోకి మురుగు నీరు చేరి ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. పట్టణంలోని 5వ వార్డు 18 వ వార్డులను కలుపుతూ కాలువపై ఉన్న కల్వర్టు శిథిలావస్థకు చేరుకోవడంతో మురికి నీటి ప్రవాహానికి ఆయా ప్రాంతాల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నందువలన ప్రధాన మురికి కాలువ, పరిసర ప్రాంతాలను పరిశీలించడం జరిగిందని అన్నారు.ప్రధాన మురికి కాలువ అనుసంధానంగా నూతన కల్వర్టు నిర్మాణాన్ని చేపడుతూ నీటి ప్రవాహాన్ని తట్టుకునేలా కాలువలో షైల్ట్ ను తొలగించేలా పనులకు అంచనాలు తయారు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా తప్పనిసరి అయిన ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పురపాలక సంఘం ముందుండి పనిచేస్తుందని అన్నారు.సిరిసిల్ల పట్టణంలో వరదల వల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదని పురపాలక సంఘం ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా ఫుట్ పాత్ ల కింద,పట్టణ ప్రధాన మురికి కాలువలలో పేరుకుపోయిన షీల్డ్ ను తీసివేయిస్తూ కాలువలను శుభ్రం చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ,మున్సిపల్ డిఈ ప్రసాద్,ఏఈ నరసింహ స్వామి, మున్సిపల్ సిబ్బంది,వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన పాఠశాలలను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

**సూర్య సిరిసిల్ల టౌన్**



చంద్రంపేట జ్యోతినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శారదా విద్యానికేతన్ పాఠశాలను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారదా విద్యానికేతన్ సంస్థ ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధ్యాయ వృత్తిలో అవకాశాలు కల్పిస్తూ,వ్యాపార దృక్పథంతో కాకుండ సామాజిక సేవ కోణంలో ఉన్నత విలువలతో ఒక ఆదర్శవంతమైన విద్యా వ్యవస్థగా మంచి పేరు సాధించాలని,పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చేయద్దాలని అన్నారు.విద్యార్థులలో సామాజిక స్పృహను,మానవ విలువలను, సృజనాత్మకతను పెంపొందించేలా విద్యా బోధన సాగాలని అన్నారు.కౌన్సిలర్ సభ్యులు పాతూరి రాజిరెడ్డి,యాదగిరి శంకర్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారం వేణు, డాక్టర్ జైల్ సింగ్,సూర దేవరాజు,శారద విద్యానికేతన్ కరస్పాండెంట్ గణేష్ ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

– బాల్య మిత్రుని తనయునికి రూ. 33 వేలు ఆర్థికసాయం అందజేత

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేముల వాడ అర్బన్ మండలంలోని కోనాయపల్లి గ్రామానికి చెంది న మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు, చిన్ననాటి మిత్రుని తనయుడు ఏరెల్లి సాయికుమార్ గత 10 రోజుల క్రితం ఆక్సిడెంట్ జరిగి తీవ్ర గాయాలయ్యాయి.ప్రస్తుతం సాయికుమార్ కరీంనగర్ లోని అపెక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.చికిత్స అందిస్తున్న వైద్యులు సాయికుమార్ పరిస్థితి విషమంగా ఉందని,ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలియజేయడం తో సమాచారం అందుకున్న మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తక్షణమే స్పందించి మానవతా దృక్పథంతో రూ.33 వేలు నగదు ఆర్థికసాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ వేములవాడ రాజన్న కృపా కటాక్షాలతో సాయికు మార్ త్వరగా కోలుకొని క్షేమంగా ఇంటికి రావాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఆది శుభాకాంక్షలు

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు, ప్ర భుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం హైదరాబాదులో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్న ఏ చింతపండు నవీన్ ను శాలువా తో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ నెహ్రూ నగర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రభుత్వపాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలైన ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫామ్స్, వర్క్ బుక్కులు, ఎఫ్ఎల్ఎన్, నో బ్యాగ్ డే, పిటిఎం తోపాటు రుచికరమైన మధ్యాహ్నం భోజనం,స్కాలర్షిప్స్ తదితర సౌకర్యాలను ముద్రించిన పాంప్లెంట్స్ పంపిణీ చేశారు. ఐదు సంవత్సరాల దాటిన విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించడం కోసం అంగన్వాడీ పాఠశాలలను కూడా ఉపాధ్యాయ బృందం సందర్శించింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.సునీత, వాసాల హరిప్రసాద్, కరుణ లతోపాటు సామాజిక కార్యకర్త వేముల మార్కండేయులు పాల్గొన్నారు.

## సీఎం సమక్షంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యేకు ఆది శుభాకాంక్షలు

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకం గా కలిసి,ఉప ఎన్నికల్లో నూతనంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఎన్నికైన గణేష్ కు శుభాకాంక్షలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో తెలిపారు.

# సింగరేణి వారసుల జీవితాలకు కొత్త ఉషోదయం

**-డిపెండెంట్ల గరిష్ట వయోపరిమితి 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంపు**
**-సింగరేణిలో అమలైన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి హామీ**
**-తక్షణమే లబ్ధి పొందనున్న దాదాపు 300 మంది నిరుద్యోగులు**
**-2018 మార్చి నుంచి వర్తింపు**
**-సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ ఎండి నూనావత్ బలరాం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణిలో కారుణ్య ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయోపరిమితి 35 సంవత్సరాలు దాటి ఉద్యోగ అవకాశాన్ని కోల్పోతున్న వారికి యాజమాన్యం తీపి కబురు అందించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కార్మికులకు ఇటీవల ఇచ్చిన హామీ మేరకు కారుణ్య నియామకాల్లో గరిష్ట వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచుతూ సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసినట్లు సంస్థ చైర్మన్ మరియు ఎండీ నూనావత్ బలరాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాదాపు దశాబ్ద కాలంగా వయో పరిమితి నిబంధన వల్ల వందలాది మంది అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలను అందుకోలేకపోయారని, సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఇటీవల హైదరాబాద్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో బదిలీ వర్కర్లకు అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇస్తున్న సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి సూచించారన్నారు. ఈ విషయంపై కూలంకషంగా చర్చించి సింగరేణి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఒప్పించి సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. 2018 మార్చి 9వ తేదీ నుంచి ఈ గరిష్ట వయోపరిమితి సడలింపు స్కీంను వర్తింపజేస్తున్నామని తెలియజేశారు. దీనివల్ల 2018 నుంచి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న దాదాపు 300 మందికి తక్షణమే ప్రయోజనం చేకూరుతుందన్నారు. అలాగే రానున్న రోజుల్లోనూ మరింత మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. గరిష్ట వయోపరిమితి దాటిన వాళ్లు సింగరేణిలో ఉద్యోగం పొందడం కోసం దొంగ ధ్రువీకరణ పత్రాలతో తప్పుడు మార్గాలను ఆశ్రయించడం జరుగుతోందని.. దాని వల్ల విజిలెన్స్ కేసులను ఎదుర్కోవడం తో పాటు వారికి వచ్చే అన్ని బెనిఫిట్స్ కోల్పోతున్నారని. వయో పరిమితి పెంపు వల్ల తప్పుడు మార్గాలను ఆశ్రయించబోరని పేర్కొన్నారు.




**పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి:-**

సింగరేణి సంస్థలో పని చేస్తూ ఎవరైనా కార్మికుడు లేదా ఉద్యోగి మృతి చెందినట్లయితే ఆయన స్థానంలో అతని వారసుల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తుంటారు. అలాగే అనారోగ్య కారణాల రీత్యా ఉద్యోగానికి అనర్హులుగా మెడికల్ బోర్డు ప్రకటించిన కార్మికుల వారసులకు కూడా సింగరేణి సంస్థ బదిలీ వర్కర్ గా ఉద్యోగాల్లోకి తీసుకుంటుంది. అయితే ఈ రెండు విభాగాల్లోనూ వారసుల కనిష్ట వయసు 18 సంవత్సరాలు గాను గరిష్ట వయసు 35 సంవత్సరాలుగా పేర్కొనడం జరిగింది. కరోనా సమయంలో దాదాపు రెండేళ్లపాటు మెడికల్ బోర్డు నిర్వహించని కారణంగా కొంతమంది వారసులు గరిష్ట వయోపరిమితిని దాటిపోవడం జరిగింది. ఈ నేపథ్యంలో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు డిపెండెంట్ ఉద్యోగాలకు గరిష్ట వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచాలని ఎంతోకాలంగా యాజమాన్యానికి మొరపెట్టుకున్నారు. కొంతమంది కార్మికులు మెడికల్ బోర్డులో అన్ ఫిట్ అయినప్పటికీ. వారి వారసుల వయసు 35 సంవత్సరాలు దాటడంతో ఉద్యోగం పొందే అవకాశం దక్కలేదు. ఈ పరిస్థితి కొన్ని కుటుంబాలలో చోటు చేసుకోవడంతో, ఆ కుటుంబాల వారసులకు ఉద్యోగం లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఇటీవల హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆధ్వర్యంలో 441 మంది వారసులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. సభా కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ గరిష్ట వయోపరిమితి 40 ఏళ్లకు పెంచాలని, కార్మికుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను తప్పనిసరిగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సింగరేణి యాజమాన్యంతో జరిగిన సమీక్ష సమావేశాల్లో ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి సంస్థ చైర్మన్ మరియు ఎండీ నూనావత్ బలరాం ను ఆదేశించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సింగరేణి యాజమాన్యం గరిష్ట వయోపరిమితిని 40 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో దానికి సంబంధించిన ఉత్తర్వులు సోమవారం సాయంత్రం విడుదల చేయడం జరిగింది.

**అర్హులకు వెంటనే ఉద్యోగాలు:-**

**-సిఅండ్ఎండీ నూనావత్ బలరాం**

40 ఏళ్లకు సవరించబడిన ఉత్తర్వుల ప్రకారం అర్హులైన వారికి వెంటనే ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని సంస్థ చైర్మన్ నూనావత్ బలరాం పేర్కొన్నారు. 2018 , మార్చి 9వ తేదీ నుంచి ఈ స్కీం అమల్లోకి వస్తుందన్నారు. దీనికోసం సంబంధిత ఏరియాలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అయితే ఇప్పటికే ఉద్యోగానికి బదులు ఏక మొత్తం సొమ్ము తీసుకున్న వారికి కానీ, అర్హులైన వేరే వారసునికి ఉద్యోగం పొందిన వారు కానీ ఈ కొత్త సవరణ ప్రకారం తిరిగి ఉద్యోగం పొందే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు పాత గరిష్ట వయోపరిమితి నిబంధన ప్రకారం ఉద్యోగం పొందలేని, ఎటువంటి సెటిల్మెంట్ జరగని కేసులకు మాత్రమే ఈ కొత్త స్కీం అమలవుతుందని పేర్కొన్నారు.

**కార్మికులు.. కార్మిక సంఘాల హర్షం :-**

తాము ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న గరిష్ట వయోపరిమితి పెంపునకు రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సింగరేణి యాజమాన్యం ద్వారా ఉత్తర్వులు జారీ చేయించినందుకు సింగరేణి కార్మికులు తమ హర్షం ప్రకటిస్తున్నారు. ప్రజా పాలనలో కూడా అనేకమంది ఈ విషయంపై దరఖాస్తు పెట్టుకున్నామని, తమ విజ్ఞప్తులను మన్నించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కూడా దీనిపై తమ హర్షం ప్రకటించారు.

---

## పోపా ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ర్యాంకర్లకు ఉచిత అవగాహన సదస్సు

**సూర్య సిరిసిల్ల టౌన్**

పద్మశాలి ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ర్యాంకర్లకు ఉచిత అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాజగోపాల్ హాజరై మాట్లాడుతూ పాలిటెక్నిక్ డిప్లొమాతో అద్భుత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని జీవితంలో త్వరగా ఉద్యోగంలో స్థిరపడాలంటే పాలిటెక్నిక్ ద్వారా సాధ్యమవుతుందని అన్నారు. కంప్యూటర్ డిప్లొమా కోర్సుల గురించి వివరిస్తూ ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నా అదే మొత్తంలో పోటీ కూడా ఉందని అన్నారు. బేసిక్ కోర్ కంప్యూటర్స్ పై ఉద్యోగాలు కేవలం 25 శాతం మాత్రమే వుంటాయని, మిగతా బ్రాంచుల్లో చదివిన వారు సైతం కంప్యూటర్ ఉద్యోగాల్లో స్థిర పడేందుకు మెండుగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. అపోహలు, ఊహలు మాని వాస్తవికతతో తమ అభిరుచికి అనుగుణంగా




మాత్రమే కోర్స్ లను సెలెక్ట్ చేసుకోవాలని అన్నారు. విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇస్తూ కోర్స్ ఎంపికనే ఉద్యోగంలో కీలకమని అన్నారు. టెక్స్ టైల్ డిప్లొమా హెడ్ ప్రభాకర చారి మాటడుతూ టెక్స్ టైల్ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని, సృజనాత్మతను కోరుకునే వారు టెక్స్ టైల్ డిప్లొమా కోర్సు ను సెలెక్ట్ చేసుకోవచ్చని అన్నారు. ఈ కోర్సు మన రాష్ట్రంలో అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో మాత్రమే ఉందని అన్నారు. ఈ సందర్భంగా పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నంచందర్ మాట్లాడుతు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అత్యంత ముఖ్యమైనదని, లక్ష్యం చేరాలంటే అవగాహననే కీలకంగా వుంటుందని అన్నారు. పోపా ప్రధాన కార్యద ర్శి కనుకుంట్ల పున్నంచం దర్, మండల విద్యాధి కారి దూస రఘుపతి, సభ్యులు గాజుల ప్రతాప్, మచ్చ ఆనందం, వాసాల హరిప్రసాద్, అంకారపు జ్ఞానోభా, కనుకుంట్ల తిరుమల, కొడం శ్రీనివాస్, దే వత ప్రభాకర్, దాసు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

---

## సింగరేణి అధికారులకు పదోన్నతి రావడంతో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో ఏరియా ఇంజనీర్ గా పనిచేస్తున్న పి.ఏలీషా కి జీఎంగా పదోన్నతి, డివైపిఎం గా ఉన్న కాపూరి మారుతికి పర్సనల్ మేనేజర్ పదోన్నతి రాగా ఇద్దరు అధికారులను సెంటనరీ కాలనీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. లైన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు. సింగరేణి కంపెనీ అభివృద్ధిలో మరియు కార్మికులకు సేవలందించడంలో వీరు ముందంజలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, డైరెక్టర్స్ గంట వెంకటరమణారెడ్డి, గద్దం శ్రావణ్ కుమార్, టీ.వీ.సురేష్ బాబు, తీగల శ్రీధర్, సునీల్, సుధాకర్, రమ్య రెడ్డి, సుధా, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

---

## బండి సంజయ్‌కు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా మున్నూరు కాపు సంఘం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మున్నూరుకాపు సంఘం సమావేశాము మంగళవారం జిల్లా మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహమునందు జరిగినది. ఈ సమావేశములో నూతనంగా కేంద్రములో ఏర్పడిన ప్రభుత్వములో మున్నూరుకాపు ముద్దు బిడ్డ బండి సంజయ్ హోంశాఖ సహాయ మంత్రిగా నియమితులైన సందర్భముగా వారిని యావత్ జిల్లా మున్నూరుకాపు కులబంధువుల తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఇట్టి పదవిలోనియమించిన ప్రధాని నరేంద్ర మోదికి, అమిత్ షాకి కృతజ్ఞతలు తెలియజేశారు. బండి సంజయ్ ద్వారా దేశ, రాష్ట్ర ప్రజలకు అంతా మంచి జరుగాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని కోరుకుంటు తీర్మానము చేయనైనది. ఇట్టి కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు బొమ్మరాధాక్రిష్ణ, ప్రధాన కార్యదర్శులు నలువాల రవీందర్, చల్ల హరిశంకర్, ఉపాధ్యక్షులు కర్ర రాజశేఖర్, పసుల మహిపాల్, హాస్టల్ ఇన్చార్జ్ ముప్పిడి బాలకృష్ణ, కుల పెద్దలు పాల్గొన్నారు.

---

## బడులు నేటి నుంచి పునఃప్రారంభం

**సూర్య శంకరపట్నం**

బడులు నేటి నుంచి పునఃప్రారంభం 2024 -2025 విద్యా సంవత్సరానికి గాను 1 నుంచి 12వ తరగతి వరకు పాఠశాలలు జూన్ 12న పునఃప్రారంభమవుతాయని విద్యాశాఖ ప్రకటించింది. ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు, ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు నడుస్తాయి. విద్యాసంస్థలు తెలిపారు.

